వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 01 జులై 2023

## సింహవాహనంపై సౌమ్యనాథస్వామి

నందలూరు, జూన్ 30

ప్రభాతవార్త


మాడవీధుల్లో తిరుగుతున్న సౌమ్యనాథస్వామి

నందలూరులోని శ్రీసౌమ్యనాథ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు తిరుచ్చిపై మాడవీధుల్లో సింహవాహనంపై సౌమ్యనాథస్వామి శ్రీదేవి, భూదేవితో కలిసి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ మాడవీధుల్లో కోలాటాల భజనలు, కీర్తనలు చేస్తూ భక్తులు ముందుకు సాగారు. టిటిడి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఈ కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి భక్తుల గోవిందనామస్మరణలు, కోలాహాలం మధ్య వేడుకగా సాగిన తిరుచ్చి... పాల్గొన్న ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ వెంకటేశాయ, ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్, అర్చకులు సునీల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ మాతకు మామిడి పండ్లతో ప్రత్యేక అలంకారం

బద్వేలు అర్బన్, జూన్ 30 ప్రభాతవార్త :



ఆషాఢ మాసం పురస్కరించుకొని శుక్రవారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజా, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, జిల్లా ఆర్యవైశ్య మహిళా మండలి జనరల్ సెక్రటరి దేవతి లలిత, సెక్రటరి గంగిశెట్టి ధనమ్మతో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి మామిడి పండ్లతో ప్రత్యేక అలంకారాన్ని చేపట్టారు. అమ్మవారికి చేపట్టిన మామిడి పండ్ల అలంకారం భక్తులను ఆకట్టుకునే విధంగా నిలిచింది. పలువురు భక్తులు భక్తి శ్రద్ధలతో వాసవీ మాత అమ్మవారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# నాగుల చెరువు అభివృద్ధి కలేనా?

### నిధులు వస్తున్నా పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు - అమృత్ పథకం క్రింద రూ.3.5 కోట్లు

### అడా ఆధ్వర్యంలో చెరువు అభివృద్ధికి కోటి రూపాయలు - నిర్లక్ష్యం ఎక్కడ ? అందుకింత వివక్షత !

### అభివృద్ధికి అవకాశాలున్నా వెనకడుగెందుకు?

బద్వేలు, జూన్ 30 ప్రభాతవార్త :

పట్టణ నడిబొడ్డున ఉన్న నాగుల చెరువు అభివృద్ధి జరుగుతుందా? లేదా? కలగానే మిగిలిపోతుందా? అన్నట్లుగా తయారైంది. గత కొన్ని సంవత్సరాలుగా నాగుల చెరువు అభివృద్ధి కోసం అప్పటి ఎమ్మెల్యే డి.సి.గోవిందరెడ్డి ప్రజలకు హామీ ఇచ్చి ఇంత వరకూ నెరవేర్చకపోగా ప్రస్తుతం వారి ప్రభుత్వం అధికారంలో ఉన్నా అభివృద్ధి చేసేందుకు అవకాశాలున్నా వెనకడుగు వేయడమే కాకుండా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు స్పష్టంగా కనపడుతుంది. నిధులు లేవు, అభివృద్ధి చేయలేమని చెప్పుకునే అవకాశం కూడా లేకుండా పోతుంది. నాగుల చెరువు అభివృద్ధి కోసం నీటి సంఘం అధ్యక్షులు సింగసాని శివయ్య కోర్టును ఆశ్రయించడమే కాకుండా ప్రభుత్వంలో పెద్దలను ఆశ్రయించడంతో ఉన్నతాధికారుల నుండి ఉత్తర్వులు వచ్చినా ప్రజా ప్రతినిధులలో, అధికారులలో చలనం లేదు. సమావేశాలలో నాగుల చెరువు చర్చకు వచ్చినపుడు రెండు మాటలు వైసీపీ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తూతూ మంత్రంగా మాట్లాడి వెంటనే మరిచిపోవడమే కాకుండా చెరువు గురించి పట్టించుకోవడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో బద్వేలు ఉన్నతాధికారి నాగుల చెరువుపైన దృష్టి పెట్టి హద్దులు ఏర్పాటు చేయాలని కొద్ది రోజులు పని చేయించినా తరువాత పట్టించుకోకుండా వదిలేశారు. దీనికి తోడు నాగుల చెరువు చుట్టూ కబ్జాలు రాజ్యమేలుతున్నాయి. ఎవరి కొద్దీ వారు కబ్జా చేసుకుంటూ వెళ్తున్నారు తప్ప ఇది చెరువు స్థలం, కబ్జా చేస్తే వచ్చే పరిణామాలు ఎలా ఉంటాయని తెలిసి కూడా ఆలోచించకపోవడానికి కారణం అధికారుల నిర్లక్ష్యమే అని పలువురు అంటున్నారు. నాగుల చెరువు అభివృద్ధి కోసం కేంద్రం, రాష్ట్రం సంయుక్తంగా అమృత్-2 పథకం క్రింద రూ.3.5 కోట్లు నిధులు మంజూరు చేస్తూ టెండర్లు


దయనీయంగా మారిన నాగుల చెరువు

కూడా పిలిచినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఈ మధ్య కాలంలో అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మెన్ సింగసాని గురుమోహన్ నాగుల చెరువు అభివృద్ధికి అడా ఆధ్వర్యంలో కోటి రూపాయలు నిధులు ఇస్తామని మాట కూడా ఇచ్చారు. వస్తున్న రూ.4.5 కోట్లు నిధులతో పాటు మరికొన్ని నిధులు వెచ్చించి ఖర్చు చేస్తే నాగుల చెరువు రూపురేఖలు మారడమే కాకుండా పట్టణ సుందరీకరణకు ప్రధాన వనరుగా మారే అవకాశం లేకపోలేదు. కానీ ఇక్కడంతా నిర్లక్ష్యం, అలసత్వంతో పాటు పట్టించుకునే నాధుడే కరువయ్యారు. దీనికి తోడు చెరువులో వ్యర్థాలన్నీ వేయడంతో దుర్వాసన వెదజల్లడమే కాకుండా కళేబరాలతో నాగుల చెరువు దయనీయంగా మారింది.

**ఉన్నతాధికారుల నుండి ఉత్తర్వులొచ్చినా పట్టించుకోని అధికారులు:**

నాగుల చెరువులో కబ్జాలు తొలగించి హద్దులు ఏర్పాటు చేసి అభివృద్ధికి పాటుపడాలని ఎన్నో మార్లు కోర్టుకు వెళ్ళి ఉత్తర్వులు తెచ్చినా ప్రభుత్వ ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు వచ్చినా ఇక్కడ మాత్రం చలనం లేకుండా పోతుందని మాజీ నీటి సంఘం అధ్యక్షులు సింగసాని శివయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో



ఏండ్లుగా నాగుల చెరువు అభివృద్ధి కోసం పాటుపడుతున్నానని, ఫలితం లేకుండా పోతుందని, ప్రస్తుతం అనేక అవకాశాలు వస్తున్నాయని, అమృత్-2 పథకం క్రింద నిధులు మంజూరయ్యాయని వారన్నారు. అయితే ఇది సంయుక్తంగా కొన్ని శాఖల అధికారులు చేయడమే కాకుండా ప్రజా ప్రతినిధులు కూడా ప్రత్యేక దృష్టిపెడితే త్వరగా నాగుల చెరువు రూపురేఖలు మారే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్ళడం జరిగిందని వారు తెలిపారు.

-మాజీ నీటి సంఘం అధ్యక్షులు సింగసాని శివయ్య

**అడా ఆధ్వర్యంలో నాగుల చెరువు అభివృద్ధికి కోటి రూపాయలు:**



నాగుల చెరువు పట్టణ నడిబొడ్డున ఉండడమే కాకుండా అభివృద్ధి జరిగితే సుందరీకరణగా మారి పట్టణ వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం వస్తుందని, దీని కోసం అడా ఆధ్వర్యంలో కోటి రూపాయలు నిధులు కూడా మంజూరు చేయిస్తున్నామని, ఇప్పటికే పెద్దలైన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు ఈ విషయాన్ని వివరించడం జరిగిందని అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్ అన్నారు. నాగుల చెరువుకు హద్దులు ఏర్పాటు చేసి చుట్టూ ట్యాంక్‌బండ్‌లా ఏర్పాటు చేయడం వల్ల పట్టణ అభివృద్ధి జరుగుతుందని, ప్రతి ఒక్కరికీ ఉపయోగకరంగా ఉంటుందని వారన్నారు.

-అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్

## టమోటా రైతులకు పండగే..పండగ

### మదనపల్లెలో కిలో టమోటా రూ.124 - మార్కెట్‌యార్డులో అత్యధిక ధర ఇదే

### - 30కిలోల బాక్స్ రూ.3720

మదనపల్లె, జూన్ 30 ప్రభాతవార్త :

టమోటా రైతులకు పండగే పండగ అంటూ ఎటు చూసినా చర్చించుకోవడం జరుగుతోంది. శుక్రవారం మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డులో కేజి టమోటా రూ.124లు అత్యధిక ధర పలికింది. మార్కెట్‌యార్డు ఏర్పడినప్పటి నుంచి టమోటాకు ఇంత ధర పలకడం ఇదేనంటూ అధికారులు చెబుతున్నారు. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఏర్పడడం వల్ల ధరలు ఊహించని విధంగా పెరిగాయంటూ వ్యాపారస్తులు చెబుతున్నారు. పదికిలోల టమోటా బాక్స్ మొదటిరకం రూ.1100నుంచి 1240ల వరకు ధర పలికింది. 30కేజీల బాక్స్ రూ.3720లు ధర పలకింది. 750 మెట్రిక్ టన్నులు మార్కెట్‌కు వచ్చాయి. దిగుబడి తగ్గడం, ఇతర రాష్ట్రాల్లో టమోటాకు డిమాండ్ ఏర్పడడంతో గత వారం రోజులుగా ధరలు ఘననీయంగా పెరిగాయి. సామాన్య ప్రజానీకానికి టమోటా అందుబాటులో లేని విధంగా ధరలు పెరిగాయి. హోల్‌సేల్ ధరలు మార్కెట్‌లో కిలో రూ.124లు ఉంటే బయట ప్రాంతాల్లో కిలో రూ.150ల వరకు ధరలు పలుకుతున్నాయి. టమోటాలను కొనుగోలు చేయాలంటేనే వినియోగదారులు బొబెలెత్తుతున్నారు. టమోటాకు బంగారు ధరలు పలుకుతుండడంతో సాగు చేసిన


మార్కెట్‌కు వచ్చిన టమోటాలు

టమోటా రైతులు ఆనందోత్సవాల్లో ఉంటున్నారు. మార్కెట్ యార్డులో కూడా ఎలాంటి జాక్‌పాట్, కమీషన్ లేకుండా ఛైర్‌పర్సన్ తట్టి శారదమ్మ, సెక్రటరీ అభిలాష్‌లు మార్కెట్ యార్డులో ఫిర్యాద్ బాక్సులు ఏర్పాటు చేశారు. రైతులకు అన్ని విధాల సౌకర్యాలు సైతం కల్పిస్తున్నారు. ఈ ధరలు ఇంకా ఎన్నాళ్ళు ఉంటాయంటూ పలువురు చర్చించుకోవడం జరుగుతోంది. రాష్ట్రంలోనే టమోటా వ్యాపార లావాదేవీలకు మార్కెట్‌యార్డు పేరు పొందింది. ఏది ఏమైనా టమోటా ధరలు ఆకాశానంటుతుండడంతో టమోటాను బంగారు వస్తువులా చూసుకొంటున్నారు.

## బాల్య వివాహాలు నిషేధించాలి

### రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్. జవహర్ రెడ్డి

రాయచోటి, జూన్ 30 ప్రభాతవార్త :

బాల్య వివాహాలను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి సూచించారు. శుక్రవారం వివిధ ప్రభుత్వ పథకాల అమలు పై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపే పురోహితులు, పాస్టర్లు, ఖాజీలు కూడా నేరస్థులు అవుతారని వివరించాలని చెప్పారు. జిల్లాల్లో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విద్య, వైద్యం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, జగనన్నకు చెబుదాం వంటి పథకాలను ప్రజలకు సంతృప్తి స్థాయిలో లక్ష్యసాధన అందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో గర్భిణీ స్త్రీలలో రక్తహీనతను నివారించే విధంగా ఫ్యామిలీ కాన్సెప్ట్ డాక్టర్‌లు తమ సందర్శనలో గర్భిణీ స్త్రీల



ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మన బడి నాడు నేడు కింద పాఠశాలల్లో చేపడుతున్న అబివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాలలో సిగ్నల్ అందకపోవడంపై ఆ ఏరియాలలో ఫోర్ జి టవర్స్ ఏర్పాటుకు సంబంధించి వచ్చే శుక్రవారం లోగా స్థలం అప్పగించాలని సూచించారు. ఎన్‌సిడిసిడి సర్వే వంద శాతం పూర్తి చేయాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ఆర్థికేతర వినతులు సంతృప్తి స్థాయి పెంచేలా సత్వరం పరిష్కరించాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం పక్కాగా జిల్లాలో అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ కృష్ణ నాయక్, ఐసిడిఎస్ పిడి ధనలక్ష్మి, డిఎంహెచ్ ఓ డాక్టర్ కొండయ్య, డిఇఓ పురుషోత్తం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్

పులివెందుల, జూలై 30, ప్రభాతవార్త :

పులివెందుల అభివృద్ధిపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పులివెందుల అధికారులు ప్రభుత్వ అభివృద్ధిపై ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మాట్లాడుతూ కడప జిల్లాలో జలవనరులశాఖ చేపడుతున్న పనుల పురోగతిపై సీఎం సమీక్ష. త్వరితగతిన ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలన్న సీఎం. రూ.5036 కోట్లతో హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ నుంచి జీఎన్‌ఎస్‌ఎస్‌కు లిఫ్ట్ స్కీం పనులు పురోగతిలో ఉన్నాయన్న అధికారులు. నిర్దేశించుకున్న గడువులోగా పనులు పూర్తయ్యేలా చూడాలన్న సీఎం .ముఖ్యంగా ఆక్విడెక్ట్, టన్నెల్, సబ్‌స్టేషన్ పనులు వేగవంతం చేసి కాలేటి వాగులో డిసెంబరునాటికి సాగునీటితో నింపవలసిందిగా ఆదేశించిన సీఎం. ఎర్రబల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలో భాగంగా... వేంపల్లె మండలం గిద్దనంగివారిపల్లి వద్ద రూ.1113 కోట్లతో చేపడుతున్న రిజర్వాయరు నిర్మాణ పనులను సీఎంకు వివరించిన అధికారులు



నిర్దేశించుకున్న గడువులోగా పూర్తి చేయాలన్న సీఎం. అదేవిధంగా రూ.56.83 కోట్లతో చేపడుతున్న అలవలపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనుల పురోగతిని సీఎంకు వివరించిన అధికారులు. 2023 డిసెంబరు నాటికి పనులు పూర్తవుతాయన్న అధికారులు. మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులలో భాగంగా రూ.1256 కోట్లతో చేపడుతున్న 900 సంపుల నిర్మాణపనులపై సీఎంకు వివరాలందించిన అధికారులు. సకాలంలో పూర్తయ్యేలా పనులు వేగవంతం చేయాలన్న సీఎం. పైడిపాలెం ప్రాజెక్టు అప్‌గ్రేడేషన్‌కు పనులకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి. కాలేటివాగు రిజర్వాయరుకు సంబంధించి జీఎన్‌ఎస్‌ఎస్-హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, సర్వారాయసాగర్, వామికొండ సాగర్ డిస్ట్రిబ్యూటర్స్ కోసం ల్యాండ్ అక్విజేషన్ చేపట్టాలని తెలిపిన అధికారులు. పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులను డిసెంబరునాటికి పూర్తి చేస్తామని తెలిపిన అధికారులు. రూ.500 కోట్లతో పులివెందులలో నిర్మాణం చేపడుతున్న మెడికల్ కాలేజీ పనుల పురోగతిని వివరించిన అధికారులు. ఈ సమీక్ష సమావేశంలో కడప ఎంపీ వైయస్.అవినాష్‌రెడ్డి, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, ప్లానింగ్ సెక్రటరీ విజయ కుమార్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవిచౌదరి, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్ కుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ వి వినోద్ కుమార్, కడప కలెక్టర్ వి విజయరామరాజు, పాడా ఓఎస్డీఅనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రధాన పార్టీల్లో జోరుగా రహస్య సర్వేలు !

### ఆశావహుల్లోను తప్పన కలవరం..!!

రాయచోటి, జూన్ 30 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లాలో అధికార వైసీపీ పార్టీ తో పాటు ప్రధాన ప్రతిపక్షం టిడిపి లు రహస్యంగా సర్వేలు చేస్తుండడంతో రాజకీయం వేడెక్కుతుంది. ప్రజల నాడి తెలుసుకునేందుకు ప్రధానంగా పల్లెలను పట్టణాలను జల్లెడ పడుతున్నాయి. ఫోన్ల ద్వారా రాతపూర్వక పద్ధతుల్లో సర్వేలు జరుగుతున్నాయి. ఎన్నికలకు కేవలం 6 నెలలు మాత్రమే ఉందని సంకేతాలు వినిపిస్తున్న నేపథ్యంలో మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ముఖ్యంగా సిట్టింగులు తాము ఎక్కడున్నాం, ప్రత్యర్థి ఎవరు ఏ రీతిలో ముందుకు వెళ్లాలని ప్రశ్నలతో ఏజెన్సీలను ఆరాధిస్తున్నారు. తాజాగా రాయచోటి పట్టణంలో ప్రధాన పార్టీలపై సర్వే చేస్తున్నట్లు తెలుస్తుంది ప్రధాన పార్టీల నాయకులు కూడా రహస్య సర్వే చేయించుకుంటున్నట్లు తెలుస్తోంది.ఈ సర్వేలను బట్టి తప్పొప్పులు సరిదిద్దుకోవడానికి నాయకులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధాన పార్టీలు వచ్చే ఎన్నికలు లైఫ్ అండ్ డెత్ సమస్యగా భావిస్తూ ఎలాగైనా వైసీపీ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలని, అన్నిటినీ అధిగమించి తెలుగుదేశం పార్టీ అధికారం చేజిక్కించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రస్థాయిలో ఏజెన్సీలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి రాష్ట్రస్థాయిలో ఒప్పందాలు చేసుకొని రంగంలో దిగుతున్నారు. కొన్నిచోట్ల నియోజకవర్గాలకు పరిమితం చేస్తూ తమ ఒప్పందాలు చేసుకొని సర్వే బృందాలు రంగం లోకి దిగుతున్నారు. నియోజకవర్గాల వారిగా యువతను ఈ పనిలో భాగం చేస్తున్నారు సుమారు 30 ప్రశ్నల ప్రశ్నావళిని నింపాలని కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో జరిగే ఈ సర్వే పని తీరుపైన కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరుగుతున్నట్లు తెలుస్తుంది అధికార పార్టీ రెండోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పావులు కదుపుతున్న విషయం విధితమే అందులో ముఖ్యంగా తమ రేసుగుర్రాలను ఖరారు చేసుకుని పనిలో పడింది చాలా చోట్ల ఎమ్మెల్యేలకు ప్రమాదం పొంచి ఉందని అధిష్టానం గతంలోనే సంకేతాలు పంపించిన విషయం విధితమే మరోవైపు తెలుగుదేశం పార్టీ కూడా యువతకు ప్రాధాన్యత ఇస్తామని చెబుతుంది. ఈ నేపథ్యంలో బడా సంస్థల ద్వారా ప్రతి మూడు నెలలకు ఓసారి సర్వేలు చేయిస్తున్నారు. రెండు లేక మూడు ఏజెన్సీల నుంచి వచ్చే నివేదికలను పరస్పరం బేరీజు వేసుకుంటున్నారు. డోకా లేదనుకున్న నాయకులను పిలిపించి సర్వే రిపోర్ట్ అందిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఇబ్బంది ఏమాత్రం పడకుండా చర్యలు తీసుకుం టున్నారు. ఒకే పార్టీలో ఇద్దరు ముగ్గురు నాయకులు టికెట్లు ఆశిస్తున్న సమయంలో ఎవరికి ప్రజా బలం ఉంటుంది. టికెట్ లభిం చని నాయకులు పార్టీలు ఫిరాయించకుండా నిలబెట్టే అభ్యర్థిని ఓటమిపాలు చేయకుండా పార్టీ అధిష్టానాలు వ్యూహాత్మకంగా అడుగు లు వేస్తున్నారు. తాజా




పరనామాలు సిట్టింగు లతో పాటు ఆశావహులను కలవరాన్ని గురిచేస్తున్నాయి. ఎన్ని కల్లో ఏఎఫ్ వ్యూహాలు పాటిస్తే విజయ్ తీరాలకు చేరుతారు స్పష్టం చేస్తామని గతంలో తన సమస్య చేసిన సర్వేలు వచ్చిన ఫలితాలు వివరిస్తూ ఏజెన్సీ నిర్వాహకులు ఎమ్మెల్యేల చుట్టూ తిరిగిన పట్టించుకోలేదు తాజాగా ఎన్నికల సమీపిస్తుండడంతో అన్నమయ్య జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు సర్వే ఏజెన్సీలపై ఒత్తిడి తెస్తున్నారు 30 నుంచి 45 రోజుల్లో తమ నివేదిక ఇవ్వాలని డబ్బులు ఎంతైనా పర్వాలేదంటూ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఏజెన్సీలను కోరుతున్నారు పూర్తిస్థాయిలో పల్లె పల్లెనా జల్లెడ పట్టి నివేదిక రూపొందించాలంటే కనీసం 60 రోజులు పడుతుందని ఏజెన్సీ నిర్వాహకులు చెబుతున్నారు. తాజాగా అధికార పార్టీ సంక్షేమ పథకాల వేగం పెంచి ప్రతిపక్ష టీడీపీ తొలిదశ మ్యానిఫెస్టో ప్రకటించింది దీంతో గ్రౌండ్ లెవెల్ లో పరిస్థితి కొంత మెరుగుపడినట్లు ఆయా పార్టీల ప్రతినిధులు భావిస్తున్నారు ఇప్పుడు సర్వేలు చేసుకుంటే ఫలితం కొంత ఆశాజనకంగాఉంటుందని ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్వే ఏజెన్సీలకు మరింత ఉత్కంఠ రేపుతుంది..

**నారా లోకేష్ ప్రత్యేక సర్వే ..**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ బాబు గెలుపు గుర్రాల కోసం ప్రత్యేక సర్వే బృందాన్ని ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు సమాచారం జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ఇన్చార్జిల పనితీరుపై రహస్య సర్వే చేస్తుందని విశ్వసనీయంగా తెలిసింది. ముఖ్యంగా నియోజకవర్గ ఇన్చార్జిల పనితీరుకు ప్రజలతో మమేకం వర్గయుబేదాలను సమన్వయం చేసుకోవడం అధికార పార్టీ ఎమ్మెల్యేల అవినీతి అక్రమాలు అరాచకాలు దందాలపై నిలదీత అంశాలను ప్రామాణికంగా తీసుకున్నట్లు తెలుస్తుంది. దీనికి తోడు నియోజకవర్గాలలో ఇన్చార్జిలుకున్న ప్రజాబలాన్ని ప్రత్యేకంగా చూస్తున్నట్లు సమాచారం సర్వే బృందం ముఖ్యంగా నియోజవర్గాలలో ప్రజలకు ఏమేరకు అందుబాటులో ఉంటున్నారు. ప్రజల సమస్యలపై ఏ మేరకు పోరాడుతున్నారు. పార్టీ ఆది నాయకత్వం ఆదేశించిన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారా లేదా పార్టీ కార్యక్రమాలను తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారా అధికార పార్టీ ఎమ్మెల్యేల అవనీతి అరాచకాలు అక్రమాలు దందాలను ఎండ కడుతున్నారా లేదా వర్గ విభేదాలు ఉన్నచోట అందరిని సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారా లేదా ఆ విషయంలో నియోజకవర్గ ఇన్చార్జీలు ప్రత్యేక చొరవ చూపుతున్నారా లేక ఎవరి దారి వారిది అన్న చందంగా వ్యవహరిస్తున్నారా. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నియోజకవర్గాల్లో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారా లేదా వైసిపి నాలుగేళ్ల పాలనలో బటన్ నొక్కుడు తప్ప ఒక్క అభివృద్ధి పని చేపట్టలేదన్న విషయాన్ని ప్రజలకు తీసుకెళ్తున్నారా లేదా ఇలా అనేక అంశాలను సర్వే బృందం ప్రశ్నల రూపంలో సంధించి సమాధానాలు రాబడుతున్నట్లు సమాచారం. అధికార పార్టీ ఎత్తులకు పైఎత్తుయ్లు వేసే విధంగా సర్వే నివేదికల రూపొందించే పనులు సర్వే బృందం నిమగ్నమైంది అతి త్వరలో సర్వే నివేదికలను నారా లోకేష్ కు సమర్పించనున్నట్లు వర్గాల ద్వారా తెలిసింది.

## ఇది రైతు ఆత్మహత్య కాదు.. ప్రభుత్వ హత్యే

### పుట్టా సుధాకర్‌యాదవ్

ఖాజీపేట జూన్ 30, ప్రభాతవార్త



ఖాజీపేట మండలం తుడుముల దీన్నె గ్రామంలో గురువారం నాడు రెవెన్యూ డిపార్ట్మెంట్ వారి వేధింపులు తాళలేక రైతు ఆత్మహత్య చేసు కున్నా రు. రైతు కొత్తపల్లి వెంకటసుబ్బారెడ్డి తాను చనిపోతూ ఖాజీపేట మండల రెవెన్యూ కార్యాలయం వారి వేధింపులను తెలియజేస్తూ విడమర్చి లేఖ రాశారు. శుక్రవారం నాడు రైతు అంత్యక్రియలు తుడుమల దీన్నె గ్రామంలో జరిగాయి .అంత్యక్రియలకు హాజరైన తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ వైకాపా ప్రభుత్వంపైన నిప్పులు చెరిగారు. ఒక అవినీతిపరుడు పరిపాలిస్తున్న ఈ ప్రభుత్వంలో అధిక శాతం మంది అధి కారులు అవినీతిపరులుగా మారారని లంచాలు ఇచ్చే వాళ్ళకి ఏ రూల్స్ అడ్డు రావు అని న్యాయంగా అడిగే సామాన్య ప్రజలకు సవాలక్ష రూల్స్ అడ్డు వస్తా యని, న్యాయము అని తెలిసినా కూడా లంచం ఇవ్వలేదన్న ఒకే ఒక కారణంతో రైతుని ఇలా వేధించి చనిపోయేలా చేయడం మనుషులు చేసే పనే నా ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మృతుని కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. మృతుని కుటుం బానికి పాతిక లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ఈ సంద ర్భంగా ఆయన డిమాండ్ చేశారు గ్రామస్తుల ఆశ్రు నయనాల మధ్య రైతు వెంకట సుబ్బారెడ్డి అంత్యక్రియలు పూర్తయ్యాయి.

## గడప గడపతో సమస్యలు పరిష్కారం

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, జూన్ 30ప్రభాతవార్తః

ప్రపంచంలో ప్రజా సమస్యలు తెలుసుకునే విషయంలో ప్రజల చెంతకే ప్రజా ప్రతినిధులు వెల్లేందుకు ఏపీసీఎం జగన్‌మోహన్‌రెడ్డి వినూత్నంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మాజీ ఎమ్మెల్యే జీవి శ్రీనాధరెడ్డితో కలిసి మేళ్లచెరువు గ్రామం ,చీపాటివారిపల్లె, బలిజపల్లె, చెన్నప్పగారిపల్లె,గుట్టమీదపల్లె, మేళ్లచెరువు కస్బాలలో ప్రతి ఇంటికి వెళ్లి వివిధ పథకాలతో లబ్ధిపొందుతున్న ప్రజలను కలిసి వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్ సీఎం అయ్యేందుకు ఓటుతో ఆశీర్వదించాలని కోరారు. ప్రజల అభీష ం మేరకు మిట్ట మీదపల్లెకు రోడ్డు వేయిస్తానని చింతల హామీ ఇచ్చారు. ఆయన వెంట పీలేరు వైస్ ఎంపీపీ రైల్వే చలపతి, సర్పంచి హబీబ్, మేళ్లచెరువు సర్పంచి కొండయ య్, ఎంపీటీసీ సభ్యులు కిరణ్‌కుమార్ నాయుడు, మండల వైకాపా అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురేంద్రరెడ్డి, మాజీ సర్పంచి వెంకటరమణనా యుడు, పీలేరు కాలనీ చిన్న, తలపుల సతీష్‌నాయుడు, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

## డాక్టర్ దైవంతో సమానం..

కడప వైద్యవిభాగం, జూన్ 30, ప్రభాతవార్త:



కడప నగరంలో మెడికేర్ ఆసుపత్రిలో ప్రతి 3 నెలలకు ఒక సారి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల అభినందనలు పొందుతున్న డాక్టర్ మహ బూబ్ అలీ ఎంతో అభినందనీయుడని టీడీపీ కడప సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య అన్నారు. జులై 1వ తేదీన ప్రపంచ డాక్టర్స్ డే శుభ సందర్భంగా ప్రముఖ వైద్యులు డా.మహబూబ్ అలీని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ రాబోవు రోజుల్లో డాక్టర్ మహబూబ్ అలీ నగరంలో పలు డివిజన్లలో కూడా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాయల్ సేవా సమితి అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీ ముల్లా, నగర ప్రముఖులు కొండ్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, షేక్ గౌస్‌పీర్, నాదెళ్ల దస్తగిరి, బండి జయశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి..

కడప కార్పొరేషన్, జూన్ 30, ప్రభాతవార్త:



కడప జిల్లా వైసీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షులు డా.ఐ.శివానాయక్ ఆధ్వర్యంలో కడప నగరంలోని నిహార్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో అభివృద్ధి పథంలో ఏపీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా నగర డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, సీనియర్ నాయకుడు డా.సొహైల్ అహ్మద్‌లు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందని కొనియాడారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో విజయం సాధిస్తామని జోష్యం చెప్పారు. వారణాసి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, వాటి ఆర్థిక స్థితిగతులను అందుతున్న విధానాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో డా.సతీష్‌రెడ్డి, డా.కృష్ణ అర్జున్, డా.స్టిఫెన్, రమేష్ నాయక్, గోవర్ధన్, మహిళా వైద్య విభాగం నాయకురాలు సింధు, సావిత్రి, త్రివేణి పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు అల్పాహారం పంపిణీ..

కడప కార్పొరేషన్, జూన్ 30, ప్రభాతవార్త:



నిరాశ్రయులకు అల్పాహారం ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు జైభీమ్ మాల మహాసేన అధ్యక్షులు, మార్కెట్ యార్డు డైరెక్టర్ పల్లెకొండు సంపత్‌కుమార్ తెలి పారు. శుక్రవారం కడప నగర మేయర్ సురేష్ బాబు తనయుడు యువ నాయకులు అమరేష్ జన్మదిన సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వసతులు లేక రోడ్లపై నివసిస్తున్న నిరాశ్రయులకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు చైతల్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సీఎచ్ వినోద్‌కుమార్, శ్యాంసన్, సునీల్ పాల్గొన్నారు.

## సైకోజగన్ పాలనలో ముస్లిం మైనార్టీలు బలి కావాల్సిందేనా : పర్వీన్ తాజ్

బి.కొత్తకోట, జూన్ 30, ప్రభాతవార్త:



సీఎం సైకో జగన్ పాలనలో ఇంకా ఎంత మంది ముస్లిం మైనార్టీలు బలి కావాలని రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్.పర్వీన్‌తాజ్ నిలదీశారు. శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో టీడీపీ నాయకుడు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడని వైసీపీ నాయకుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఓర్వలేక మైనార్టీ నాయకుడు అన్వర్ బాషాను కేసులలో ముద్దాయిని చేసి పవిత్రమైన బక్రీద్ పర్వదినాన ఇంటి కరెంటు కట్ చేసి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసి అరెస్టు చేసి అతన్ని పలుచోట్ల తిప్పి ఆ కుటుంబ సభ్యులను తీవ్ర మనోవేదనకు గురి చేసిన సంఘ టన రాష్ట్ర ముస్లిం మైనార్టీలు గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికి 50 మంది ముస్లింలపై దాడులు చేసి 10 మందిని పొట్టన పెట్టుకున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నాలుగేళ్ల వైసీపీ పాలనలో ముస్లింల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కరవైందన్నారు. నాటి తెదేపా చంద్రబాబునాయుడు పాలనలోనే ముస్లిం మైనార్టీ లకు న్యాయం జరిగిందని తిరిగి 2024 ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని కూల దోయడానికి ముస్లిం మైనార్టీలు కంకణం కట్టుకొని చావుదెబ్బ తీస్తా మన్నారు. కార్యక్రమంలో చావిడి కిట్టన్న, రవికుమార్, ప్రభాకర్, చంద్రశేఖర్, మదార్ సాబ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

మైదుకూరు, జూన్ 30, ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారులపై ట్రూ అప్ సర్వీస్ సర్దుబాటు చార్జీల పేరుతో పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని స్థానిక విద్యుత్ ఏఈ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐ టిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వినియోగదారు లపై చార్జీల పేరుతో మోత మోగిస్తున్న ప్రభుత్వం మరొకసారి వివిధ చార్జీల పేరుతో నడ్డి విడుస్తుందని దీనిని వెంటనే ఉపసంహరించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు కమిషన్లకు విద్యుత్ సంస్థలను కట్టబెట్టడం మన రాష్ట్ర కర్మని ఇప్పటికైనా విద్యుత్ వినియోగదారులను కాపాడాలని లేని పక్షంలో మరో బషీర్బాగ్ పోరా టం చేయక తప్పదని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పి.శ్రీరాములు, సిపిఐ నాయకులు బివి. శ్రీనివాసులు వీర య్య, ఇమ్మానియేలు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.పవన్ కుమార్, బాలాజీ, చేతన్, ఏఐటిసి నాయకులు ఇమ్మానియేల్, ప్రకాశం జిల్లా ఎమ్మెస్ ఎఫ్ నాయకులు కే భాస్కర్, రైసింగ్ నాయకులు రామ్మూర్తి గోపాల్, జయరాజు, హ్యూమన్‌రైట్స్ జిల్లా నాయకులు ఏకే వల్లి నారాయణ కృష్ణ పాల్గొన్నారు.

## మండల సచివాలయ కన్వీనర్‌గా నందకిశోర్‌రెడ్డి నియామకం

రామసముద్రం జూన్ 30, ప్రభాతవార్త



రామసముద్రం సచివాలయ మండల (జేసీఎస్) కన్వీనర్‌గా జి. నంద కిషోర్ రెడ్డి నియమితులయ్యారు. నూతన సచివాలయ మండల కన్వీనర్ జి నందకిషోర్ రెడ్డి, ఈ సందర్భంగా మాట్లా డుతూ తనకు ఈ పదవి రావడానికి కారణ మైన, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మదనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే నవాజ్ భాష , మండల కన్వీనర్ భాస్కర్ గౌడ్, ఎంపీపీ కుసుమకుమారి,సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, జెడ్పిటిసి సిహెచ్ రామచంద్ర రెడ్డి,వైస్ ఎంపీపీ రమణారెడ్డి, గంగాధర్ నాయుడు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంకిత భావంతో పార్టీకి విధేయుడుగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## 2న ఉచిత మెగా వైద్య శిబిరం

గాలివీడు, జూన్ 30ప్రభాతవార్త:

ఈనెల 2న ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అమీన్, ఎస్ ఎండి. జైదులు తెలిపారు. లైఫ్ లైన్ హాస్పిటల్ కడప, అమీన్ మెడికల్ స్టార్స్, సఫా ల్యాబ్ వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ వైద్యులు డాక్టర్ షేక్ రబ్బాని, డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ ఇమామ్ సాధిక్, డాక్టర్ షేక్ సోఫియా పర్యవేక్షణలో షుగర్, బిపి, గుండె, చెవి, ముక్కు, గొంతు, కళ్లకు సంబంధించిన సమస్యలను పరీక్షలు నిర్వహించి మందులను అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామీ ప్రాంత ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఖరీఫ్ 2022 పంటల బీమా డబ్బులు మంజూరు

### ఎంఏవో లక్ష్మీ ప్రసన్న

మైదుకూరు జూన్ 30, ప్రభాతవార్త



మైదుకూరు మండలంలో గత సంవత్సరం ఖరీఫ్ 2022 కు గాను పంటల భీమా డబ్బులు విడుదల చేయడం జరిగిందని మైదుకూరు వ్యవసాయ అధికారిని లక్ష్మీప్రసన్న తెలిపారు. ఎర్రగడ్డలు, చీని, పత్తి కంది పంటలకు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. ఎర్రగడ్డలకు ఒక ఎకరాకు 10వేల180 రూపాయలు, చీని పంటకు ఒక ఎకరానికి 9వేల 600 రూపా యాలు గాను, ప్రతి పంటకు ఒక ఎకరానికి 14వేల 667 రూపాయలు గాను, కంది పంటకు ఒక ఎకరానికి 810 రూపయలు గాను రైతులకు చెల్లిస్తున్నట్లు తెలిపారు. మైదుకూరు మండలం మొత్తం దిగుబడి ఆధారంగా 1519 మంది రైతులకు 2కోట్ల 47 లక్షల 94వేల 521రూపాయలు మరియు వాతావరణం ఆధారంగా పండిన పంటల బీమా కింద 59 మంది రైతులకు 19లక్షల 21వేల 754 రూపాయలు మంజూరు చేయడమైనది అని తెలిపారు. ఈ ఇన్సూరెన్స్ వివరాలన్నిటిని సమీప ఆర్బికే లల్లో డిస్ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. జులై 8వ తేదీ ఈ మొత్తం డబ్బులు రైతుల బ్యాంకుల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు.

## జగనన్న సురక్షతో అర్హులందరికి పథకాలు

మదనపల్లె, జూన్ 30 ప్రభాతవార్త :



జగనన్న సురక్ష పథకంతో అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని కోళ్ళబైలు సర్పంచ్ ఆనందరెడ్డి తెలిపారు. శుక్రవారం కోళ్ళబైలు గ్రామ పంచాయితీపరిధిలోని వైఎస్ఆర్ కాలనీలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇంటింటా సర్వే నిర్వహించిముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. అర్హులుగా ఉండి పథకాలు అందని వారు ధరఖాస్తు చేసుకుంటే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా స్పందనాలో విన్నవించిన అర్జీలను కూడా పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మిదేవి, వైఎస్ఆర్ సిపి నాయకులు నాగరాజు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డులో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు

### ఛైర్‌పర్సన్ తట్టిశారదమ్మ

మదనపల్లె, జూన్ 30 ప్రభాతవార్త :



టమోటా మార్కెట్‌యార్డులో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేసినట్లు ఛైర్‌పర్సన్ తట్టి శారదమ్మ తెలిపారు. శుక్రవారం మార్కెట్‌యార్డు సెక్రటరీ కార్యా లయం వద్ద ఫిర్యాదు బాక్స్‌ను ఛైర్‌పర్సన్ చేతుల మీదుగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టమోటాకు అత్యధిక ధరలు రావడం వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఫిర్యాదుల బాక్స్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. యార్డులో మండీ యజమానులు జాక్‌పాట్ విధానాన్ని అమలు చేసినా, కమీషన్‌ను తీసుకొన్నా రైతులు నేరుగా ఫిర్యాదు బాక్స్‌లో విన్నవించు కోవచ్చునన్నారు. ఫిర్యాదులు వస్తే ఆ మండీ యజమానులపై చర్యలు తీసుకోవ డం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, సెక్రటరీ అభిలాష్, మండీ యజమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జల్లా సుదర్శన్‌రెడ్డికి ఘన సన్మానం



సుదర్శన్ రెడ్డిని సత్కరిస్తున్న బార్ అసోషియేషన్ సభ్యులు.

బద్వేలు లీగల్, జూన్ 30 ప్రభాతవార్త :

జల్లా సుదర్శన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నైపుణ్యతను గుర్తించి అర్హుడైన తనను రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రాసిక్యూషన్‌గా నియమించుట హర్షనీయమని సదరు సుదర్శన్ రెడ్డిని బద్వేలు బార్ అసోసియేషన్ తరుపున శుక్రవారం బద్వేలు నందలి ఎస్‌బిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌కు సాదరంగా ఆహ్వానించి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం తన సేవలను గుర్తిస్తూ తనకు ఈ అధికారం కలిగించినందుకు కృతజ్ఞతను తెలుపుతూ సాదరంగా ఆహ్వానించిన బద్వేలు బార్ అసోసియేషన్‌కు కూడా సంఘీభావం తెలుపుతూ రాష్ట్ర న్యాయవాదులందరికీ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లా నేస్తం మొదలైన పథకాలను చట్టబద్ధంగా ఖచ్చితత్వంతో అమలు చేస్తానని రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమానికి, వారి అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా బద్వేలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, బ్రహ్మారెడ్డి, ఆర్.ఆర్.వర్మ, చంద్ర ఓబుల్ రెడ్డి, రాజేశ్వరరావు, రమణా రెడ్డి, వాసుదేవరావు తదితర ప్రముఖ న్యాయవాదులు పాల్గొని సుదర్శన్ రెడ్డిని దుశ్శాలువాతో సన్మానించుట జరిగినది మరియు గౌరవ అతిధులుగా విచ్చేసిన అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్ తదితర అధికార, అనధికార వర్గం కూడా సుదర్శన్ రెడ్డి నియామకాన్ని శ్లాఘిస్తూ వీలైనంత త్వరగా న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, జూన్ 30 ప్రభాతవార్త:

మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం మదనపల్లెలో చోటు చేసుకొంది. బాధితురాలి కథనం మేరకు వివరాలిలావున్నాయి. శేషప్పతోటలో నివాసం ఉన్న భవన కార్మికుడు బాబు, భార్య సోని(36) కుటుంబ సమస్యల విషయంపై ఘర్షన పడ్డారు. దీంతో ఆమె మనస్థాపంకు గురై నిద్రమాత్రదలు మింగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హరీష్‌కు డాక్టరేట్ ప్రధానం

కురబలకోట, జూన్ 30 ప్రభాతవార్త :



కురబలకోట మండలం నందిరెడ్డిగారి పల్లె పంచాయితీ తుంగావారిపల్లెకు చెందిన మూలి హరీష్‌కు కెఎల్.యూని వర్శిటిలో మెకానికల్ విభాగంలో అసిస్టెం ట్ ప్రొపెసర్‌కు డాక్టరేట్ ప్రధానం చేశారు. హరీష్ న్యూమారికల్ అండ్ ఎక్స్‌పైయిర్‌మెంటల్ ఇన్విస్టిగేషన్ బీమ్ వెల్డింగ్ ప్రాసెస్, ప్యారామీటర్ ఆఫ్ అన్ అంశంపై పరిశోధనలుచేసినందుకుగానూ కేఎల్. యూనివర్శిటి డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేసే అధ్యాపకులు అం జప్ప పర్యవేక్షణలో పరిశోధనలు చేశారు. హరీష్‌ను సహచరులు, అధ్యాపకులు అభినందించారు.

## నలుగురిపైకేసు నమోదు

నిమ్మనపల్లె, జూన్ 30 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో గురువారం జరిగిన ఇరువర్గాల ఘర్షణ కేసులో అప్రోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముఖాసిత్, వసీం, అంజుమ్, ఇమాముద్దీన్ అనే వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామక్రిష్ణ శుక్రవారం తెలిపారు. కాగా అప్రోజ్, మరోవర్గంలో ముఖాసిత్‌కు గాయలు కావడంతో మదనపల్లె ఆసుపత్రికి తరలించారు.

## గణాంకాలు అన్ని రంగాలకు మూలం

కురబలకోట, జూన్ 30 ప్రభాతవార్త :



గణాంకాలు అన్ని రంగాలలో ముఖ్య భూమికను వహిస్తాయని మిట్స్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ తులసీరామ్ నాయుడు అన్నారు. శుక్రవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ గణాంకాల దినోత్సవాన్ని నిర్వహిం చారు. 2007లో భారతదేశానికి చెందిన శాస్త్రవేత్త, గణాంక నిపుణులు ప్రొపెసర్ పిసి,మహలనోబీస్ గౌరవార్థం ఈ దినోత్సవాన్ని జరుపుకొంటామని ఆయన తెలిపారు. గణాంకాల ద్వారా మన ఆర్థిక ప్రణాళిక, బడ్జెట్‌ల్లో ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకొంటాయని ఆయన తెలిపారు. గణిత విభాగాధిపతి డాక్టర్ రంగాచార్యలు మాట్లాడుతూ గణాంకాలు విశ్లేషించడం నిర్వహించడం వంటివి ఉంటాయని గణాంకాల పాత్ర ముఖ్యమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ చొక్కానాదం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిచ్చలవాండ్లపల్లెలో పౌరహక్కులపై సమావేశం

కురబలకోట, జూన్ 30 ప్రభాతవార్త :



కురబలకోట మండలం పిచ్చలవాండ్లపల్లె శుక్రవారం తహశీల్దార్ భీమేశ్వర్‌రావు ఆద్వర్యంలో పౌరహక్కుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలో కులంపేరుతో దూషించడం, వేర్వేరు కులాలవారిని కూడా సమానంగా చూస్తున్నారని తెలిపారు. స్మశానానికి 256 సర్వేనెంబర్‌లో స్థలాన్ని కేటాయించడం జరిగింది. బార్బర్‌షాపుల్లో ఎటువంటి వివక్షత లేకుండా అన్ని వర్గాల వారికి సమానంగా ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. గ్రామంలో రెండు గ్లాసుల పద్దతికి స్వస్థి పలకాలని సమావేశంలో తెలిపారు. అదే విధంగా కమ్యూనిటి భవనానికి మూడుసెంట్లు భూమిని కేటాయించాల్సిందిగా కోరారు. తదితర అంశాలపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకొన్నారు. ఈ సమావేశంలో మండల ఆర్ఐ సుగుణ, సర్వేయర్ భువనేశ్వరి, ఏఎస్ఐ గజేంద్ర, అగ్రికల్చర్ ఆఫీసర్ సుధా, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పీలేరు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధిపై దాడి

### పోలీసుకు జర్నలిస్టులు ఫిర్యాదు

పీలేరు, జూన్ 30 ప్రభాతవార్తః



స్థానిక తిరుపతిరోడ్డు మార్గంలో గురువారం సాయంత్రం సుమారు 4గంటలకు గొడవలు జరుగుతున్న దశ్యాన్ని చిత్రీకరిస్తూ విధినిర్వహణలో ఉన్న ఎలక్ట్రా నిక్ మీడియా ప్రతినిధి విధులను అడ్డుకోవడమే కాకుండా ఆపై సదరు విలేకరిపై దాడి జరిగింది. శుక్రవారం ఉదయం పీలేరు జర్నలిస్టుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడమైనది. ఈసందర్భంగా పీలేరు జర్నలిస్టుల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ రోజురోజుకు పాత్రికేయులపై దాడులు ఎక్కువవుతున్నాయని భవిష్యత్తులో పాత్రికేయులపై దాడులు జరిగితే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సమానమైన చట్టం తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో సాక్షి రమణారెడ్డి, సీనియర్ జర్నలిస్టు పఠాన్ జాకీర్, జలకనూరి చంద్రశేఖర్‌రాజు, రవినాయక్, సురేంద్ర, సుఫీ, రవి, టీవీ 5 రవి, మస్తాన్, రవి, కిశోర్, వెంకటేష్, జానం గంగిరెడ్డి, జమీలా గౌస్,. రాము, సూర్య, లోకనాథం మీడియా సలహాదారు న్యాయవాది హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

పీలేరు, జూన్ 30ప్రభాతవార్తః



మండలంలోని ఎర్రగుంటపల్లె పంచాయతీ ముదుపులవేముల వారిపల్లెలో స్థానిక తహశీల్దారు ధనుంజయలు ఆధ్వర్యంలో సివిల్ రైట్స్‌డే నిర్వహించారు. తహశీల్దారు మాట్లాడుతూ సివిల్ రైట్స్ డే వంటి సత్సంగ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినప్పుడే నిజంగా ప్రభుత్వానికి ఎస్సీ, ఎస్టీ పట్ల మరియు కుల నిర్మూలన పట్ల చిత్తశుద్ధి ఉన్నదని చెప్పారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు నాయకులు రవీంద్రబాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు అన్ని రకాల భూ సమస్యలు పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం వీడాలని ఎస్సీ, ఎస్టీ సమస్యలు పుట్టగొడుగుల్లా ఉన్నాయని వాటిని పరిష్కరించాలని డిమాండు చేశారు. గ్రామ ప్రజల వ్యవసాయ భూములు చివరికి స్మశాన వాటికలు సైతం ఆక్రమించుకున్నారు. సాగులో ఉన్న భూములను ఆన్‌లైన్ తొలగించడం, అనేక ఏళ్లుగా సాగుచేసుకుంటున్న వాటిని ఆన్ లైన్ ఎక్కించరని నాయకులు చెబితే తొలగిస్తారు లేదంటే ఎక్కించడం న్యాయమన్నారు. ఎస్సీ, ఎస్టీ సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలు చేసి సాధించు కుంటామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి,, వీఆర్వో సచివాలయ సిబ్బంది, సబ్ ఇన్స్‌పెక్టర్, ఈఓపీఆర్డీ, ఐకేపీ వెలుగు సీసీ, విద్యాశాఖ అధికారల మాల మహానాడునాయకులు ఎమ్మార్పీయస్ నాయకులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పనకే పెద్దపీట

వాల్మీకిపురం, జూన్ 30 ప్రభాతవార్తః



కాలనీలో మౌలిక వసతుల కల్పనకే తాము పెద్దపీట వేస్తామని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రజా సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో పరిష్కారం అయ్యే సమస్యలను సంబంధిత అధికారులను పిలిపించి అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రా ష్ట్రంలో నిరుపేదల సంక్షేమ ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. త్వరలోనే అనర్హులైన నిరుపేదలందరికి ఇంటి పట్టాలు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ కలీం, సర్పంచి గంగులమ్మ, ఉప సర్పంచి గంగులమ్మ, ఉప సర్పంచి కేశవరెడ్డి, నాయకులు రామకష్ణారెడ్డి, నాయకులు ఖాదరి, కష్ణ, వివిశ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుండెజబ్బు బాధితుడిని ఆదుకుంటాం

వాల్మీకిపురం, జూన్ 30 ప్రభాతవార్తః



గుండె జబ్బుతో బాధపడుతున్న అమరాల ఆనంద(35)ని అన్ని విధాల ఆదు కుం టామని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం మండలంలోని మూరేవాండ్లపల్లె పంచాయతీ టేకలకోనలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆనంద్‌కు ఎంపీ రూ.25వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ నిరుపేద ఆనంద్ వైద్యంకు సంబంధించి బెంగుళూరు వైదేహి ఆసుపత్రిలో ఉచితంగా తామే డబ్బులు వెచ్చించి చికిత్స అందిస్తామన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. నిరుపేదల ఆరోగ్యా నికి కూడా తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి నాయకులు హరీష్‌రెడ్డి, వరదారెడ్డి, నారదరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, శీన, కిశోర్, ద్వారకనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వివాహిత ఆత్మహత్య

వాల్మీకిపురం, జూన్ 30 ప్రభాతవార్తః



మండలంలోని చింతపర్తి పంచాయతీలో పాతకోట పల్లెకు చెందిన వివాహిత చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి సరస్వతమ్మ మతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. ఎస్సై నాగేశ్వరరావు కేసునునమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సమస్యలను పరిష్కారానికే జగనన్న సురక్ష

వాల్మీకిపురం, జూన్ 30 ప్రభాతవార్తః



ప్రజా సమస్యల పరిష్కరించడం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆర్‌బీకే ఛైర్మన్ నీళ్లబాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని గండబోయినపల్లె గ్రామసచివాలయంలో గహసారధులు, వలంటీర్లకు జగనన్న సురక్ష కార్య క్రమంపై అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం వలంటీర్లుకు గహ సారధులకు సురక్ష కార్య క్రమాన్ని ఏవిధంగా నిర్వహించాలి, నిరుపేదలకు నష్టం కలగకుండా తీసుకోవల సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో మండల గ్రామ సచివాలయాలు కన్వీనర్ రాయుడు, నాయకులు, రాజన్న, శీన తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 30ప్రభాతవార్త:




ప్రజలపై పెనుభారాన్ని మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచి విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరుమామిళ్ళలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈకి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రనతినిధి అన వ్వర్, సిపిఐ మండల కార్యదర్శి రవి, పట్టణ కార్యదర్శి పిడుగు మస్తాన్‌లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వాలు రెండు దొందు దొందూగానే వ్యవహరిస్తూ సామాన్య ప్రజల నడ్డి విరిచే కార్యచరణకు పూనుకోవడం దారుణమన్నారు. ప్రజలపై ఇదే విధంగా పెనుభారాన్ని మోపుతూ ఉంటే అఖిల పక్షం ఆధ్వర్యంలో ఒక కొత్త ఉద్యమానికి పూనుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కేశవ, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ముజాహిద్, రఫీ, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ళ మండల జెసిఎస్‌గా టేకూరు రమణారెడ్డి

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 30ప్రభాతవార్త:



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లా జగనన్న సచివాలయకన్వీనర్లు, గృహ సారధులు ఇన్‌ఛార్జ్‌లను నియమిస్తూ వైసిపి కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. పోరుమామిళ్ళ మండలంకు సర ంచ్ టేకూరు రమణారెడ్డిని నియమించారు

## రామానాయుడు మృతి పట్ల నివాళులర్పించిన పుట్టా

బ్రహ్మంగారి మఠం, జూన్ 30 ప్రభాతవార్త :



బ్రహ్మంగారి మఠం మండలం రేకలకుంట గ్రామానికి చెందిన మైలవరం ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో జేటివోగా పని చేస్తున్న యర్రనాగు రామానాయుడు (47) అర్ధరాత్రి గురువారం అర్ధ రాత్రి ప్రొద్దుటూరు మండలం లింగాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. శుక్రవారం శవ పరీక్ష అనంతరం మృతదేహాన్ని స్వగ్రామమైన రేకలకుంటకు తీసుకురాగా టీటీడి మాజీ ఛైర్మెన్ పుట్టా సుధాకర్ యాదవ్, బి.మఠం మాజీ మండల అధ్యక్షులు మాలేపాటి సుబ్బారావు నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలా ఆదుకొని సహాయం చేస్తానని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ముడమాల పోలిరెడ్డి, సారే రామనాయుడు, లింగాలదిన్నె నరసింహా రెడ్డి, టీడీపి మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మన్యం రవీంద్రా రెడ్డి, రంగయ్య, బాలకృష్ణ, పెరుగు నాగేంద్ర యాదవ్, బూమాయపల్లె మాజీ సర్పంచ్ పొంగాని రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### - 34వ వార్డు కౌన్సిలర్ పూనిపర్తి ఉమ

బద్వేలు అర్బన్, జూన్ 30 ప్రభాతవార్త :



విద్యార్థులు చిన్న వయసు నుండే కష్టపడి చదువుకున్నపుడే అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోగలరని 34వ వార్డు కౌన్సిలర్ పూనిపర్తి ఉమా, వార్డు ఇన్‌ఛార్జ్ అనిల్ కుమార్ రాజు, బద్వేలు రేషన్ డీలర్స్ అసోషియేషన్ అధ్యక్షులు బాసికాల నారాయణ, సూరే వెంకట సుబ్బయ్య అన్నారు. తిరుమల ట్రస్ట్ సహకారంతో విద్యా సామాగ్రిని పట్టణంలోని కోటిరెడ్డి నగర్ ఎంపీపీ పాఠశాలలోని 93 మంది విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం సింగన ఓబుల్ రెడ్డి, పి.విశ్వనాథరెడ్డి, యు.నరేంద్ర కుమార్‌ల ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన 34వ వార్డు కౌన్సిలర్ పూనిపర్తి ఉమా, వార్డు ఇన్‌ఛార్జ్ అనిల్ కుమార్ రాజు, బద్వేలు రేషన్ డీలర్స్ అసోషియేషన్ అధ్యక్షులు బాసికాల నారాయణ, సూరే వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ తిరుమల ట్రస్ట్ వారి సహకారంతో బద్వేలు ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేయడం అభినందనీయం అన్నారు. విద్యార్థులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ లేని విధంగా యూనిఫాం, షూస్, టై, బెల్టు, టెక్స్ట్ బుక్కులు, నాణ్యమైన ఆహారాన్ని అందించడమే కాకుండా విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు నాడు-నేడు పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని, కావున ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు విద్యార్థులకు పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు.

## లక్ష మల్లెపూలతో శ్రీశ్రీ కనక దుర్గమ్మ అమ్మవారికి విశేష పూజలు

బద్వేలు అర్బన్, జూన్ 30 ప్రభాతవార్త :



పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనక దుర్గమ్మ అమ్మవారికి ఆలయ కమిటీ సభ్యులు, సబ్ జైల్ సూపరింటెండెంట్ శ్రీహరి, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, వడ్లపూటి నాగభూషణం, సుబ్బరాజులతో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ప్రవీణ్ కుమార్ మంత్రోచ్ఛరణల మధ్య తెల్లవారుజాము నుండే అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష మల్లెలతో కనక దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనక దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి భక్తి శ్రద్ధలతో అమ్మవారిని స్మరించుకొని కాయా కర్పూరం సమర్పించుకున్నారు. అనంతరం పలువురు భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు.

NAME CORRECTION

Kanuparthy Bhanu Santhosh S/o, Kanuparhy Vara kumar Motherof : Boggiti Laxmi Shobha (Old Names) Kanuparthy Vara kumar, Lakshmisobha Boggity (New Name) Correction name D.No. 101-130-4, Viswanadhapuram, C.k. Dinne (M), Kadapa, YSR District.

పాసుపోర్టు పోయినది

శిబ్యాల ప్రతాప్ s/o ఎస్. వెంకట్రమణ, డి.నెం. 28, చక్కావాండ్లపల్లి, గాలివీడు మండలం, అన్నమయ్య జిల్లా. అను నాకు సంబంధించిన పాసుపోర్టు నెంబరు.E 1295584 పాసుపోర్టు గాలివీడు బస్టాండ్ నందు బస్సు కోసం వేచి వుండగా పోయినది. కావున దొరికిన వారు క్రింద సెల్ నెంబరుకు తెలియజేసి తగిన పారితోషికం పొందగలరని మనవి. సెల్. 9182037180

## తెదేపా ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ..



**జమ్మలమడుగు, జూన్ 30, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 13, 14వ వార్డులోభవిష్యత్తుకు తెదేపా గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి సాయి బాబా, రాజేశ్వరిదేవి స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మాట్లాడుతూ మహానాడు వేదిక సాక్షిగా మినీ మేనిఫెస్టోను ప్రకటించడం జరిగిందని తద్వారా అన్ని వర్గాల ప్రజలకు భవిష్యత్తు అని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించి చంద్రబాబునాయుడును సీఎం చేస్తేనే ప్రజలకు అన్ని విధాలా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, ఓబుల్‌రెడ్డి, శివ, గుర్రప్ప, కిరణ్ రాయల్,మురళీ, గిరి, నవీన్ రాయల్, చిన్న, హరి రాయల్, సూర్య రాయల్, సురేంద్రనాథ్‌రెడ్డి, గురుస్వామి, జింకా ప్రసాద్, మనోహర్, దుర్గాప్రసాద్, బీఎస్‌కే మల్లికార్జున, నీలి ప్రసాద్, మహబూబ్ బాషా, బాల పుల్లారెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, మల్లికార్జున, తిరుమలకొండు, జయచంద్ర, నెల్సన్‌కుమార్, ఫిలిప్, శ్రీనివాసులు, ఖదీర్, మస్తాన్, తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి గణపతికి ప్రత్యేక పూజలు

**కడప వైద్యవిభాగం, జూన్ 30, ప్రభాతవార్త:**

తొలి ఏకాదశి సందర్భంగా లోక కల్యాణార్థం, వరుణ దేవుడి కరుణ కోసం అప్సరా సర్కిల్‌లోని శ్రీ వరసిద్ది వినాయక గుడిలో శివ శివయ్య ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి శ్రీ గణపతికి క్షీరాభిషేకం, జలాభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాన్ని జమ్మలమడుగుకు చెందిన శివ శివయ్య మాట్లాడుతూ ప్రతి 3 మాసాలకోసారి ఏదో ఒక ఆలయంలో గణపతి, మహాలక్ష్మికి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నాథ్‌రెడ్డి, శివ శివయ్య, రమణ, పోతుల నవనీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని సబ్ స్టేషన్ ఎదుట వామపక్షాల ధర్నా

**రాయచోటి, జూన్ 30ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని రైతుల మోటర్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం మానుకోవాలని రాయచోటి పట్టణ విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట శుక్రవారం వామపక్షాలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య సిపిఐ జిల్లా జిల్లా కార్యదర్శి పిఎల్. నరసింహులు, సిపిఎం ఏరియా కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డిలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని వారు ఆరోపించారు. దేశంలో కూడా పారిశ్రామిక వేత్తలకు వేల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేయడం రైతులను పలు విధాల ఇబ్బందులు గురి చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే పెంచిన వ్యక్తి ఛార్జీలు తగ్గించాలని స్మార్ట్ మీటర్లు బిగించడం ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఈటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ, సిపిఐ మహిళా అధ్యక్షురాలు సుమిత్రమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధీర్, రైతు సంఘం కె.వి. రమణ, రైతులు, ప్రజలు, వామపక్ష పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 14 మంది వాలంటీర్లకు సెల్‌ఫోన్ వితరణ

### ఉపసర్పంచ్ తోట శివసాయి

**రైల్వేకోడూరు రూరల్, జూన్ 30 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు పట్టణంలోని గ్రామ పంచాయతి కార్యాలయ పరిధిలోని వాలంటీర్‌లుగా పనిచేస్తున్న 14 మందికి గ్రామ పంచాయతి నిధుల ద్వారా సెల్‌ఫోన్లను, బయోమెట్రిక్‌ను 5 మందికి అందజేస్తున్నామని రైల్వేకోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ పంచాయతి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామ వాలంటీర్ల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వారు పడుతున్న శ్రమను గుర్తించి వారికి అవసరమైన బయోమెట్రిక్, సెల్‌ఫోన్లను అందజేసినట్లు తోట సాయి తెలిపారు. ఇందుకు కారణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమానికి వాలంటీర్‌లు పడుతున్న శ్రమను గుర్తించి వారికి సెల్‌ఫోన్లను అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుడిగి శివయ్య, వార్డుమెంబర్ వినోద్, పలువురు వైసిపికి చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత అందజేసిన మేడా విజయశేఖర్‌రెడ్డి

**నందలూరు, జూన్ 30 ప్రభాతవార్త**



నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతిలోని అరవపల్లె గ్రామంలో షేక్ షాహీన్ కుటుంబం చాలా పేద కుటుంబం. కనీసం రోజు గడవడం కూడా కష్టంగా ఉందని మేడా మిత్రమండలి అధ్యక్షులు పఠాన్ మెహర్‌ఖాన్, నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, యువ నాయకులు మేడా విజయ శేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకుని రావడం జరిగింది. వెంటనే స్పందించిన ఆయన ఆ కుటుంబానికి చేయూత అందిస్తూ ఇంటికి అవసరమైన నిత్యావసర సరకులు అందించారని తెలిపారు. కష్టాల్లో ఉన్నవారికి సాయం చేయడంతో ఉన్న సంతోషం మరెందులోను ఉండదని మేడా విజయశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్‌రైట్స్ జిల్లా అధ్యక్షులు డాక్టర డేవిడ్‌కళ్యాణ్‌రాజ్, హ్యూమన్‌రైట్స్ మైనార్టీ నాయకులు సయ్యద్ జుల్పీకర్, నందలూరు మైనార్టీ నాయకులు షేక్ మౌలానా, షేక్ చోటు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక యువజనోత్సవ పోటీల్లో ప్రతిభ

**వేంపల్లె, జూన్ 30, ప్రభాతవార్త :**



జిల్లాస్థాయి సాంస్కృతిక యువజనోత్సవ పోటీల్లో ఇడుపులపాయ, ఆర్‌కెవ్యాలీ ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు డైరెక్టరు కసిరెడ్డి సంధ్యారాణి తెలిపారు. నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 28న ప్రొద్దుటూరు సీబీఐటీ కళాశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు కూచిపూడి, జానపదం, దేశభక్తి బృంద నృత్యాలలో వరుసగా మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో బహుమతులు సాధించారు. అలాగే వక్తృత్వ పోటీల్లో ద్వితీయ, తృతీయస్థానాలు, చిత్రలేఖనంలో ద్వితీయస్థానం కైవసం చేసుకున్నారు. వీరి ప్రతిభ పట్ల డైరెక్టరు కసిరెడ్డి సంధ్యారాణితో పాటు కళాశాల డీన్ చల్లా రత్నకుమారి విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని బహుమతులు కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. మానసిక వికాసానికి సాంస్కృతిక పోటీలు ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైన్ ఆర్ట్స్ విభాగం హెచ్‌వోడీ, కూచిపూడి అధ్యాపకులు మొహినుద్దిన్ ఖాన్, అధ్యాపకులు సాయిపావని, గాత్ర అధ్యాపకులు రామకృష్ణ పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### కలెక్టర్ గిరీష పిఎస్, ఎస్పీ గంగాధర్



**రాయచోటి, జూన్ 30 ప్రభాతవార్త :**

అన్నమయ్య జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, ఈ దిశగా అడుగులు వేయాలని, పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధ్యక్షతన జిల్లా ఎస్పీ గంగాధర్ తో కలిసి జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నియంత్రణపై సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులు మాదకద్రవ్యాలు వాడకుండా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా పని చేయాలన్నారు. గంజాయి రవాణా పై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. వీటి వలన కలిగే నష్టాలను వివరిస్తూ పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలతో పాటు షార్ట్ ఫిలింల ప్రదర్శన ద్వారా యువతకు అవగాహన కల్పించాలని, మాదకద్రవ్యాలను సాగు చేస్తున్న వారిపై మరియు వాటిని అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పోలీసు శాఖ వారికి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో సిఐ రాజేంద్రప్రసాద్ 2021, 2022, 2023 సంవత్సరాలలో ఎన్‌డిపిఎస్ యాక్ట్ - 1985 క్రింద , పీడీ యాక్ట్ కింద దాఖలు చేసిన కేసుల గురించి, వాటి ప్రస్తుత పరిస్థితి గురించి కలెక్టర్, కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సంవత్సరాలలో జిల్లాలో ఎన్ని కేజీల మాదకద్రవ్యాలు అమ్ముడుపోయాయని, వాటిని సరఫరా, అరెస్టు తదితర వివరాలు... రాయచోటి రాజంపేట మదనపల్లి డివిజన్ల వారీగా సీఐ కలెక్టర్‌కు వివరించారు. పాఠశాలల్లో మాదకద్రవ్యాల నివారణ మరియు వాటి వల్ల కలిగే నష్టాలపై పోలీసు వారి ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాలు మరియు వారు ఏర్పాటు చేసిన హోర్డింగుల గురించి కలెక్టర్‌కు మరియు కమిటీ సభ్యులకు వివరించారు. గంజాయి సాగు రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డీవోలు, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్ల విస్తరణకు రూ.47కోట్లు మంజూరు : జడ్పీటీసీ రవికుమార్

**వేంపల్లె, జూన్ 30, ప్రభాతవార్త :**



రోడ్ల విస్తరణ పనులకు సంబంధించి రూ.47కోట్లు నిధులు మంజూరైనట్లు వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వేంపల్లె పట్టణాభివృద్ధిలో భాగంగా నాలుగురోడ్ల కూడలి నుండి కడప రోడ్డు హనుమాన్ జంక్షన్ వరకు, నాలుగురోడ్ల కూడలి నుండి పులివెందుల ఓడ్డు ఎన్టీఆర్ సర్కిల్ వరకు రోడ్డు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.47కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ మేకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న ఉత్తర్వులు జారీ చేశారన్నారు. రోడ్ల లైను72/0 అడుగుల మేర వెడల్పు ఫుట్‌పాత్, సిమెంటు రోడ్డు, లైటింగ్, డివైడర్లకు కలిపి ఈ నిధులు మంజూరయ్యాయన్నారు. అంతేకాకుండా రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు, వాణిజ్య సముదాయాలు కోల్పోయిన బాధితులకు కూడా నష్టపరిహారం అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధే లక్ష్యంగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం పాలన అందిస్తున్నట్లు తెలిపారు. వేంపల్లె మండలాభివృద్ధికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఎంతో చొరవ తీసుకుని అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం..

**జమ్మలమడుగు, జూన్ 30, ప్రభాతవార్త:**

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డా.మూలే సుధీర్‌రెడ్డి పెద్దముడియం మండల పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు మార్కెట్ యార్డు ఛైర్మన్ రమణారెడ్డి, అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## 5న శ్రీ వీరభద్రస్వామి హుండీ లెక్కింపు

**రాయచోటి టౌన్, జూన్ 30ప్రభాతవార్త:**

రాయచోటి పట్టణం శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నుండి హుండీ లెక్కింపు ఈనెల 5న నిర్వహించనున న్నట్లు ఆలయ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డిలు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ వస్త్రాలతో హాజరు కావాలని వారు సూచించారు.

## బ్రహ్మసాగర్‌నీరు ఆర్టీపిపి, కడపకు ఇస్తే బద్వేల్ ఏడారి అయిపోతుంది

**పోరుమామిళ్ళ రూరల్, జూన్ 30ప్రభాతవార్త:**



బ్రహ్మసాగర్ నీరు ఆర్టీపిపికి, కడపకు నీరు తరలిస్తే బద్వేల్ ఏడారి అయిపోతుందని మాజీ ఎమ్మెల్యే పిఎం. కమలమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ కడపకు న్యాయం చేస్తూనే బద్వేల్ నియోజకవర్గానికి అన్యాయం చేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు.

## జగనన్న సురక్ష పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి

**పోరుమామిళ్ళ రూరల్, జూన్ 30ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తెచ్చిన జగనన్న సురక్ష పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా అవసరమైన సర్టిఫికెట్లను సచివాలయాల ద్వారా అందించుట, రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో 2.6 లక్షల గ్రామ వార్డు వాలంటీర్లు, 1.5 లక్షల సచివాలయ సిబ్బంది, 3000 మంది మండల స్థాయి అధికారులు, కేవలం 30 రోజుల వ్యవధిలోనే 15 వేల జగనన్న సురక్ష క్యాంప్‌లు ఏర్పాటు చేసి ఒకటి పాయింట్ 1.16 కోట్ల కుటుంబాల అవసరమైన ప్రభుత్వ సేవలు అందించడం ఈ పథక ం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జగనన్న సురక్ష పథక ం జులై 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు నియోజకవర్గంలోని 96 అన్ని సచివాలయ కేంద్రంలో ప్రారంభమవుతుందన్నారు.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్రాలయంలో ఘనంగా రాహుకాల పూజలు

**రాయచోటి టౌన్, జూన్ 30ప్రభాతవార్త:**



పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు క్రిష్ణయ్య స్వామి, నాగేశ వ్వరయ్య స్వామి, శ్రీ భద్రకాళి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా రావుకాల పూజల విశిష్టత గురించి అర్చకులు భక్తులకు తెలియజేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

## ముద్దనూరు మండల రైతులకు ఖరీఫ్-2022 పంటల బీమా మంజూరు

**జమ్మలమడుగు, జూన్ 30, ప్రభాతవార్త:**

ముద్దనూరు మండలంలోని 7193 మంది అన్నదాతలకు రూ.15.17కోట్లు బీమా మంజూరైందని మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఖరీఫ్‌లో పంట నమోదు చేయించుకొని ఈకేవైసీ చేయించుకున్న రైతులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు. అలాగే సామాజిక తనిఖీ కొరకు అన్ని ఆర్‌బీకేల్లో శుక్రవారం ఆయా గ్రామాల్లో పంట బీమా పొందిన రైతుల జాబితాను ప్రదర్శన చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏవైనా రైతుల వివరాలు తప్పు, ఒప్పులుంటే ఆర్‌బీకే సిబ్బందికి తెలియజేయాలన్నారు. అలాగే జులై 3వ తేదీ వరకు ఆర్‌బీకేల్లో ప్రదర్శన చేస్తారని తెలిపారు. ఏవైనా సవరణలుంటే సరిచేసుకోవాలని రైతులకు తెలిపారు. ఆయా గ్రామాల వారీటా, పంటల వారీగా జాబితాను ఆర్‌బీకే కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది ఎం.జ్యోతి, మరియు గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అలాగే గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ యం.వి. రామచంద్రారెడ్డి



**కడప, జూలై 30, ప్రభాతవార్త :**

శుక్రవారం కడప పర్యటనకు విచ్చేసిన పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ యం.వి రామచంద్ర రెడ్డి ఈ సందర్భంగా పలు ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చిన ఎమ్మెల్సీ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్.

## తహశిల్దారు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మృతి

**పుల్లంపేట, జూన్ 30 ప్రభాతవార్త**

పుల్లంపేట మండల తహశిల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న విశ్వనాథ్‌రెడ్డి(49) శుక్రవారం మధ్యాహ్నం గుండెపోటుతో నారాయణాద్రి ఆసుపత్రిలో మృతిచెందినట్లు తహశిల్దారు కార్యాలయ వర్గాలు తెలిపాయి. విశ్వనాథ్‌రెడ్డి సుండుపల్లెలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పుల్లంపేట తహశిల్దారు కార్యాలయంలో ఇటీవల జరిగిన బదిలీల్లో 15 రోజుల క్రితం విధుల్లో చేరారు. ఈయన సొంత గ్రామం పెనగలూరు మండలం ఈటమార్పురం గ్రామం. శుక్రవారం మధ్యాహ్నం గుండెనొప్పి రావడంతో హుటాహుటిన తిరుపతి లోని నారాయణాద్రి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆపరేషన్ చేసి స్టంట్ వేసిన అనంతరం చనిపోయినట్లు పుల్లంపేట విఆర్ఓ, మృతుని బంధువు అయిన నాగా సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పుల్లంపేట తహశిల్దారు కుమార్ ఆర్ఐ నవీన్, కార్యాలయ సిబ్బంది హుటాహుటిన తిరుపతి నారాయణాద్రి ఆసుపత్రికి చేరుకుని విశ్వనాథ్‌రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించినట్లు తెలిపారు.




## విద్యుత్తు బాదుడుపై విద్యుత్తు భవన్ వద్ద అఖిలపక్షం ఆందోళన

**కడప వైద్యవిభాగం, జూన్ 30, ప్రభాతవార్త:**



జగన్ పాలనలో సర్వం బాదుడే అని ప్రజలపై భారాలు మోపుతున్న విద్యుత్తు ఛార్జీలను వెంటనే తగ్గించాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. ట్రూఫ్ అప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీల పేరుతో విద్యుత్తు ఛార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిరసిస్తూ శుక్రవారం విద్యుత్తు భవన్ వద్ద అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు గాలి చంద్ర, చంద్రశేఖర్, టీడీపీ నేతలు అమీర్‌బాబు, లక్ష్మిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సత్తార్, బండి జకరయ్య, బీసీ మహాసభ నేత అవ్వారు మల్లికార్జున, బీఎస్పీ నేత గుప్ప, వామపక్ష నాయకులు డబ్ల్యూ రాము, సుబ్బరాయుడు, జయవర్ధన్, లోక్ సత్తా శ్రీకృష్ణ, జనతాదళ్ ప్రతాప్‌రెడ్డిలు నిరసనలో పాల్గొని పెంచిన ట్రూఅప్, సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నగర కార్యదర్శులు వెంకట శివ, రామ్మోహన్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు విష్ణుప్రితంరెడ్డి, సీపీఐ నగర సహాయ కార్యదర్శులు కేసీ బాదుల్లా, మద్దిలేటి అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, సీహెచ్‌ఆర్డీ శివారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, టక్కోలు మనోహర్‌రెడ్డి, సావంత్ సుధాకర్, ఓబయ్య, శంకర్ నాయక్, భాగ్యలక్ష్మి, ఐఎన్ సుబ్బమ్మ, రాజామణి, సీఆర్‌వీ ప్రసాద్, నారాయణ, పాపిరెడ్డి, శివకుమార్, చంద్రారెడ్డి, డీఎం ఓబులేసు, రాహుల్, చైతన్య, నారాయణరెడ్డి, సుబ్బరాయుడు, ఏసురత్నం, పుల్లయ్య, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష - ప్రజలకు రక్ష

**నందలూరు, జూన్ 30 ప్రభాతవార్త**



నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె గ్రామం సచివాలయం-1 జగనన్న సురక్ష ప్రజలకు రక్ష కార్యక్రమం నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడును. అరవపల్లె గ్రౌండు దగ్గరలో ఉండే షాధీఖానాలో ఈ కార్యక్రమం నిర్వహించబడునని, సమస్య పరిష్కారం కోసం వచ్చే ప్రజలకు సదుపాయాలను పర్యవేక్షిస్తున్న నందలూరు మండల సచివాలయాల కన్వీనర్ కరిముల్లాఖాన్(కలీమ్), విఆర్ఓ చంద్రశేఖర్‌రాజు, డిజిటల్ అసిస్టెంట్ రఫీ, వాలంటీర్‌లు, ఎలక్ట్రిషియన్ హరి, ముదాంలు, ఆఫీసు స్టాఫ్ పాల్గొన్నారు.







## రైతుల సమస్యల పైన ఎమ్మెల్యే రాచమల్లు రెవిన్యూ అధికారులతో సమీక్ష

**రాజుపాళెం, జూన్30,ప్రభాతవార్త .**



మండల పరిదిలోని టంగుటూరు గ్రామంలో పంటపోలాలలో గతంలో తవ్విన కుంట విషయమై గ్రామరైతులు ఆందోళన చెందుతున్న విషయంలో శుక్రవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మండల రెవిన్యూ కార్యాలయంనకు చేరుకొని రైతుల సమస్యను తెలుసుకొని అక్కడే తాసిల్దార్ ఇందిరాణి,మరియు రెవిన్యూ అధికారులతో కుంట సమస్యపైన చర్చించారు. గతంలో ఒక్రైతు పొలంలో వాటర్‌షెడ్ క్రింద కుంటను తవ్వి రాతి కట్టడంతో నిర్మించటం అయినది దాంతో నీరు నిల్వలు చేరి పంటలకు మందుపిచికారికి,కూలీలకు త్రాగునీరుకు గ్రామరైతులకు ఉపయోగకరంగా ఉండేవని అది ఇప్పుడు నాసొంత పొలంలో ఉన్న కుంటతో నాకు పంట నష్టం జరుగుతున్నదని పూడ్చుటకు ఉపక్రమిచగా గ్రామరైతులు చాలా మంది వ్యతిరేకతను వ్యక్త పరుస్తూ ఆందోళన చెందుతున్నారు.ఆసమస్యను పరిష్కరించుటకు ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ రెవిన్యూ రికార్డులలో కుంట రెతు పట్టా పోలంలో ఉన్నదా, ఆనాడు ప్రభుత్వ నిధులతో కుంటను నిర్మించుటకు ఎలా అనుమతించారు, అది నేడు ఎందుకు వ్యతిరేకిస్తూన్నారో ఆరైతును తెలుసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటి తాసిల్దార్ సాయనాథ్‌రెడ్డి, వైసిపి నాయకులు మండల ఇంచార్జ్ యంపిపి వెలవలి నారాయ ణరెడ్డి, రాజారామ్మోహనప్‌రెడ్డి, గౌతంరెడ్డి, గొవర్ధన్‌రెడ్డి, వెంకటరెడ్డి, బలరామిరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## విరిగిన చెట్టు కొమ్మతో పొంచి ఉన్న ప్రమాదం

### ఆర్ అండ్ బి అధికారులు స్పందించాలంటున్న స్థానికులు

**చిట్వేలి, జూన్ 30 ప్రభాతవార్త**

చిట్వేలి ప్రధాన రహదారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలుర వసతి గృహం సమీపంలో రోడ్డుపక్కనే ఉన్న వృక్షానికి భారీకొమ్మ విరిగి ఉండడంతో అటువైపుగా వెళ్లేందుకు పిల్లలు, స్థానికులు భయపడుతున్నారు. ఆర్ అండ్ బి అధికారుల పరిధిలో ఉన్న ఆ చెట్టుకు ఈ మధ్య వీచిన గాలులకు భారీగా ఉన్న కొమ్మ విరగడంతో అధికారులు చేతికందిన కొమ్మలను కత్తిరించి అసలు కొమ్మను తొలగించడం మరచిపోయారన్న విమర్శలు స్థానికులు, విద్యార్థుల నుంచి వినపడుతున్నాయి. ప్రమాదం జరిగాక చేసేదేముంది? తక్షణమే అధికారులు స్పందించి విరిగిన ఆ కొమ్మను తొలగించాలని వారు అంటున్నారు. కాగా రోడ్లకు ఇరువైపులా ప్రధాన రహదారిలో పలుచోట్ల భారీ వృక్షాలు, చెదలు, పురుగులతోను, పలురకాల వ్యాధులతో ఎండిపోయి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. స్థానికులు తమగోడును వెల్లబుచ్చుకుంటున్నా, పలు పత్రికల్లో ఇబ్బందులను వ్యక్తపరుస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం మండలవ్యాప్తంగా పలు విమర్శలకు తావిస్తోంది. తక్షణమే స్పందించి ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

